జయంబు నిశ్చయంబు భయంబు లేదురా

జంకు బొంకు లేక ముందుకు సాగిపొమ్మురా సాగిపొమ్మురా

ఏనాటికైనా స్వార్థం నశించి తీరును ఏ రోజుకైనా సత్యమే జయించి తీరును

మట్టి తో పోరాడితేనే విత్తు చెట్టులా మారును

చీకటి తో పోరాడి గొంగళి సీతాకోక చిలుకాయను

కష్టాలు ఓర్చుకున్నాకనే సుఖాలు దక్కును సుఖాలు దక్కును

విద్యార్థులంతా విజ్ఞానం సాధించాలి విశాల దృష్టి తప్పకుండ గురువు బోధించాలి

పెద్దలను గౌరవించి పూజించాలి పూజించాలి

గాఢాంధకారం అలముకొన్నా భీతి చెందకు

సందేహ పడక వెలుగు చూపి సాగు ముందుకు

నిరాశతోనె జీవితాన్ని క్రుంగ తీయబోకు

దృఢ నిశ్చయంబుతో గెలుపుకై సాగు ముందుకు సాగు ముందుకు

పరాభవం కలుగు నందు పారిపోకువోయ్

జయంబు నిన్ను వరించుదాకా పోరి గెలవవోయ్

స్వతంత్ర యోధుడన్న పేరు నిల్వ బెట్ట వోయ్

జయంబు నిశ్చయంబు భయంబు లేదురా

జంకు బొంకు లేక ముందుకు సాగిపొమ్మురా సాగిపొమ్మురా



www.teluguyrics.org